అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రొద్దుటూరు : ఐసీడీఎస్ ప్రొద్దుటూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న ఆసారే వీధి, గోపి రైస్ మిల్ వీధుల్లో అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ హైమావతి తెలిపారు. ఐసీడీఎస్ ప్రొద్దుటూర రూరల్ ప్రాజెక్టు పరిధిలోని నంగనూరుపల్లెలో ఒకటి, దొమ్మరవాడలో ఒకటి ఆయా పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ అరుణకుమారి తెలిపారు. ఈనెల 27లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 28న జమ్మలమడుగు ఆర్డీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు ఉంటాయని వివరించారు.

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న ఖాళీల భర్తీకి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీఓ లక్ష్మీదేవి కోరారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలోని కొట్టాలపల్లె ఆయా (బీసీ–సీ), అక్కలరెడ్డిపల్లెల్లో ఆయా పోస్టు (ఎస్టీ), కలసపాడు మండలంలోని మామిళ్లపల్లెలో ఆయా (బీసీ–ఏ) కాశినాయన మండలంలోని వరికుంట్ల–11, గొంటువారిపల్లె–1లో ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఈనెల 27 లోగా పోరుమామిళ్ల కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

బద్వేలు అర్బన్ : బద్వేలు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని బద్వేలు, బి.కోడూరు, బి.మఠం మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, అంగన్వాడీ సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ ఎం.శ్రీదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని బి.మఠం మండలంలోని సోమిరెడ్డిపల్లె అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు (బీసీ–సి), బద్వేలు మండలంలోని వీరప్పల్లి (బీసీ–బి), బి.మఠం మండలంలోని మద్దిరెడ్డిపల్లె (బీసీ–సి), బి.కోడూరు మండలంలోని సిద్దుగారిపల్లె (ఎస్టీ) అంగన్వాడీ కేంద్రాల్లోని సహాయకురాలు పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని, ఈ నెల 27లోపు బద్వేలు ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

సూపరింటెండెంట్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల వారి కార్యాలయము: కడప.

లేఖ నం:12/E1/2023 తేది: 20.03.2023

పత్రికా ప్రకటన

నియామకపు ప్రకటన నెం.01/2023 ను అనుసరించి ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కడప నందు కాంట్రాక్ట్ మరియు పొరుగు సేవల పద్ధతిలో పనిచేయుటకొరకు వివిధ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల Provisional Merit List ను www.kadapa.ap.gov.in వెబ్ సైట్ నందు పొందుపరచడమైనది. పై జాబితాల పై అభ్యంతరాలు ఉన్నచో 25-3-2023 తేదీ లోపల అన్ని పని దినములలో స్వయముగా ఈ కార్యాలయములో సమర్పించవలెను. తర్వాత వచ్చిన అభ్యంతరాలు స్వీకరించబడవు.

సూపరింటెండెంట్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కడప.



విద్యార్థుల బంగారు భవితే సీఎం లక్ష్యం

రాగిజావ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: తరగతి గదుల్లో ఉన్న విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి జగన్ ఆరాట పడుతున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక వైవీఎస్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనబడి నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం, ట్యాబ్‌ల పంపిణీ, జగనన్న అమ్మ ఒడి, జగనన్న గోరు ముద్ద, కంటి పరీక్షల కార్యక్రమాలను చేపట్టారన్నారు. ప్రస్తుతం భావి భారత పౌరులైన విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శక్తివంతమైన రాగి జావను ఇవ్వాలని నిర్ణయించారన్నారు. ఎంఈఓ సావిత్రిమ్మ, ప్రధానోపాధ్యాయుడు కాశీప్రసాదరెడ్డి, వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగేశారెడ్డి, పాల్గొన్నారు.

మోడంపల్లె ఉర్దూ హైస్కూల్‌లో..

స్థానిక మోడంపల్లె ఉర్దూ హైస్కూల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మంగళవారం రాగి జావ పంపణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇమాం హుస్సేన్, మాజీ కౌన్సిలర్ రఫి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కాలేషా పాల్గొన్నారు.

రాజుపాళెం : విద్యార్థులు రాగిజావను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ దొంతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి అన్నారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని కొత్రపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూర్యనారాయణరెడ్డితో పాటు ఎంఈఓ వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం నాగేశ్వరి ప్రారంభించారు.



రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

మైదుకూరు : రాష్ట్రంలోని విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమని మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, పంపిణీ చేశారు. ఎంఈఓ పద్మలత, ఎంఈపడీఓ కుళ్లాయమ్మ, పాఠశాల హెడ్‌మాస్టర్ రమాదేవి, ఉపాధ్యాయులు బాలగంగాధర్, సూర్యనారాయణరెడ్డి, మణిప్రకాష్ పాల్గొన్నారు.

దువ్వూరు : మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దువ్వూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పుల్లారెడ్డిపేట జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం అహల్యాబాయి, దువ్వూరు జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం వీరయ్య, పీఈటీ శివారెడ్డి, పోతులూరయ్య పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా..

చాపాడు : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకాన్ని అమలు పరుస్తున్నారని మండల అధ్యక్షుడు తెలిదేల లక్షుమయ్య పేర్కొన్నారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు రాగి జావా కార్యక్రమం ప్రారంభించారు.

బద్వేలు అర్బన్ : విద్యార్థుల్లో పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలను నియంత్రించి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం రాగిజావ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని నగర, ఉప్పర కార్పొరేషన్ చైర్‌పర్సన్ గానుగపెంటరమణమ్మ, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్యలు పేర్కొన్నారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి నాగయ్య, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : పాఠశాల చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాగి జావాను అమలు చేస్తున్నారని మండల ఉపాధ్యక్షులు సిఎం బాషా పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రామాయపల్లె ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తుపాకుల శ్రీనివాసులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న సియం బాష రాగి జావాను విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే రంగసముద్రం పంచాయతీ పరిధిలోని మహబూబ్‌నగర్ ఎంపీపీ పాఠశాలలో జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, సర్పంచ్ చిత్తారవిప్రకాష్‌రెడ్డి, ఎంఈఓ రఘురాముడు రాగిజావాను ప్రారంభించారు.

వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షించాలని నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఇన్సాఫ్, మైనారిటీ నాయకులు

ప్రొద్దుటూరు : వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షించాలని స్థానిక పుట్టపర్తి సర్కిల్‌లో మంగళవారం ఇన్సాఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్, బాబా ఫక్రుద్దీన్, మైనారిటీ నాయకుడు షేక్షావలి మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. కొత్తపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న మోడంపల్లె మసీదు భూమిని కొంత మంది ఆక్రమించుకుని తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సృష్టించారన్నారు. ఇంటి నిర్మాణాలను పంచాయతీ అనుమతులు తీసుకుని కోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నారన్నారు. వెంటనే వక్ఫ్ బోర్డు స్థలాలను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి ప్రహరీ గోడలను నిర్మించాలని, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలిక్, ఇన్సాఫ్ నాయకులు కరీముల్లా, షేక్షా తదితరులు పాల్గొన్నారు.







కేసీ కాలువలో గుర్తు తెలియని మృతదేహం

మైదుకూరు : మైదుకూరు వద్ద కాలువ కొండపేట చానల్‌లో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. స్థానిక నంద్యాల రోడ్డులో కర్నూలు–చిత్తూరు జాతీయ రహదారిపై ఉన్న కాలువ బ్రిడ్జి వద్ద లష్కర్లు కాలువలో పెరిగిన గుర్రపు డెక్కల మొక్కలను జేసీబీతో తొలగిస్తుండగా వాటి మధ్యలో మృతదేహం ఇరుక్కుని ఉండటాన్ని గమనించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి వెలికి తీయించి అక్కడే పోస్టుమార్టం చేయించారు. మృతి చెందిన వ్యక్తి ఒంటిపై కేవలం చొక్కా మాత్రమే ఉంది. మృతునికి 45 ఏళ్లలోపు వయసు ఉండొచ్చని భావిస్తున్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

స్వచ్ఛత అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

బద్వేలు అర్బన్ : బద్వేలు పురపాలక సంఘం పరిధిలో పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ చూపిన మహిళలకు స్వచ్ఛత అవార్డు ఇవ్వడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన మహిళలు ఈ నెల 24వ తేదీ లోగా పురపాలక సంఘం కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని, ఎంపికైన వారికి జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున అవార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ SVU, ANU, AU దూరవిద్య ద్వారా డిగ్రీ, PG, MBA, AP Open ద్వారా 10th, ఇంటర్ పాసయ్యే చాన్స్ కలదు. నగేష్ అకాడమీ, కడప. 75694 70023 [G-6388]

REAL ESTATE

PLOT FOR SALE

■ భాష్యం న్యూ HMDA వెంచర్ హైదరాబాద్ @ కొత్తూరు బెంగుళూరు హైవే 1 K.M అన్ని డె॥ క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూల్ 50% బ్యాంక్ లోన్‌తో ప్లాట్లు కలవు. Ph: 9951329192 [HA-846]

■ తిరుపతి Collector Office కి దగ్గర తిరుపతి -చెన్నై హైవే కి 300 అడుగుల దగ్గర లో దక్షిణం మరియు పడమర ముఖం గల Approval Plot అమ్మకానికి కలదు.సంప్ర: 9492813793. [T-4094]

SERVICES

CHANGE OF NAME

■ I, SHAIK MUBARAK R/oF. 63/155-1-9, Nabikota Street, Akkayapalli, Ravindra Nagar, Kadapa. Now I Change My Name as a SHAIK MAHABOOB BASHA(New name). [C-1161985]

■ I, SHAIK NOORUNNISA BEGUM R/oF. D.No.63/155-1-9, Nabikota Street, Akkayapalli, Ravindra Nagar, Kadapa. Now I Change My Name as a SHAIK NOORUNISA (New name). [C-1161984]

■ I, BIYYAPU VENKATA PAVAN KUMAR S/o JAYA SIMHA RAO residing at D. No 17/378-1 , B.K.M.Street, Kadapa ,YSR Dist A P Pin 516001, A.P, My daughter name has been changed to BIYYAPU SAI NAVYA (New Name) previously called BIYYAPU VENKATA LAKSHMI SAI NAVYAMANI (Old Name) [C-1798]

BUSINESS OFFER

■ Capro కంపెనీ ప్రొఫైడ్ అన్ని రకములైన బిజినెస్ ప్రాపర్టీ ప్రాజెక్టు కొరకు LAP & Agent's కావలెను, మంచి జీతం + కమీషన్, ✆ 9319814720. [T-1196145]

■ A growing Indian news channel : News9tv channel is on expansion mode is looking for channel partners / financers with an assured attractive returns on investment. Contact, Hyderabad ph: 8096852222 [HA-10671]

HEALTH CARE

ఉచితంగా చూడబడును

■ పల్లా హాస్పిటల్, 7 రోడ్ సర్కిల్ నందు ఆర్థోపెడిక్ మరియు గైనకాలజీ విభాగంలో ఉచిత OP శిబిరం: 26-03-2023 మంగళవారం, సమయం : 9.00 AM నుండి 1.30 PM గమనిక: రూ.2000/- విలువైన BMD బోన్ డెన్సిటీ టెస్ట్ ఉచితంగా మరియు సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ఉచితంగా చేయబడుతుంది. ఈ శిబిరంలో: కీళ్లనొప్పులు, మోకాళ్ల నొప్పులు, సర్వైకల్ స్పాండిలైటిస్, లంబార్ స్పాండిలైటిస్, సయాటికా, కీళ్లనొప్పులకు ఉచితంగా చూస్తారు.9849040153. [C-781473]

WANTED

■ ప్రొద్దుటూరులోని ఇండియన్ గ్యాస్ నందు పనిచేయుటకు డ్రైవర్స్, డెలివరి బాయ్స్, హెల్పర్స్, టెలికాలర్స్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 9030057777, 9246395566. [C-781450]

■ Wanted Full time with Computer Skill Office Assistant for medical Agency at Kadapa. Must be a Graduate, Kadapa Local Candidates only. 9885218629, 8437437044. [C-781465]

■ ప్రొద్దుటూరు పట్టణములోని నోబుల్ కిడ్స్ స్కూలుకు గాను Incharge మరియు Head Teachers కావలెను. Incharge గా 5 సం॥ల అనుభవము కలిగిన Teachers మాత్రమే apply చేసుకోగలరు. బయోడేటాను Whatsapp చేయగలరు. 7075018555, 8919721081. [C-1161980]

■ కడప జిల్లాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, కావలెను. ఫ్రీ భోజనం+ వసతి కలదు. డ్యూటీ 12 hrs, జీతం: 12000, Age : 20- 45, Cont: 9440074224. [C-781472]

■ విజయవాడలో ప్రముఖ హోంకేర్ ఆఫీస్‌కి వృద్ధులను, బెడ్‌పేషంట్ లను వారి ఇంటి వద్దె చూసుకొనుటకు కేర్‌టేకర్స్ M/F కావలెను. జీతం 15-20K వసతి+భోజనంర 94942 25282, 72070 72559 [B-978]

■ ప్రముఖ HBCO సంస్థలో AM/BM గా జాబ్ చేయుటకు 28 సం॥లోపు అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to డిగ్రీ (P/F), ఫ్రీ రూం, శిక్షణలో 10000/-, తర్వాత 25000 సంపాదన+బైక్. సెల్: 9032186841. [WA-6919]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్ ,నర్సులు, వంటవారు, RMP. Dr. Q:5th- డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7893583899 [HA-1124]

■ జీతం: 10K-25K+ రూం Free, Hyd. Qul: 5th- any Degree. Urgent గా కావలెను. స్త్రీలు/ పురుషులు, Nurses, Caretaker కావలెను. ఫోన్ : 9000250893 [HA-92671]

■ హైదరాబాద్ వృద్ధాశ్రమంలో పని॥కు రెసి॥ కేర్‌టేకర్స్, రెసి॥ వంటవారు (వ: 35సం॥ ఆపైన) & ఆయాలు కావలెను. మంచి జీతం ఫ్రీ వసతి, భోజన సదుపాయం. సంప్ర: Ph: 9700006699, 7981467036. [H-793538]

■ యూకేకి చెందిన ఇన్సూరెన్సు కంపెనీ యందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ, జీతం: 3.6 Lpa, రెజ్యూమ్ పంపవలసిన ఐడి: workforce@e-ssure.com [HA-10682]

■ Corporate బ్యాంక్‌లలో పనిచేయుటకు Cashier, Clerks, Senior Officers (Sales), Attenders కావలెను. జీతం: 12,000-40,000 వరకు, 96425 06425. [T-4099]

■ Hydలోని ప్రముఖ Software Company కొరకు B.Tech (2020/21/22) అభ్యర్థులు కావలెను. జీ: 25,000(Training తరువాత) అన్ని రకాల ఉద్యోగాలకు. సంప్ర: 82977 97197. [T-4100]

■ Tele Callers, కంప్యూటర్ ఆపరేటర్, రిసెప్షనిస్ట్, క్యాషియర్, Supervisorగా M/F కావలెను, జీతం: 8-20 వేలు, అన్ని రకాల ప్రైవేట్ ఉద్యోగాలకు సంప్ర:9000775715. [T-4101]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795256]

■ మదనపల్లి బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూంలో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్, ప్యాకింగ్ హెల్పర్స్ & అటెండర్స్ కావలెను, జీ:10,000, వ:20–35, PF, ESI కలదు, 9989139239, 7702496719. [T-1196150]

■ MEGA GROUP MAN POWER & Security సంస్థ విస్తరణలో భాగంగా AP & TS లలో జిల్లాల వారీగా ఈ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి ఫ్రాంచైజ్ ఇవ్వబడును. (పెట్టుబడి లేదు). సెల్ : 70326 10569, 70931 25169. [NA-5449]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



ప్రొద్దుటూరు రూరల్ సీఐ వీఆర్‌కు బదిలీ

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు రూరల్ సీఐ మధుసూదన్‌గౌడ్ వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఆయనతోపాటు ఏఎస్‌ఐ అహమ్మద్‌బాషాను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రొద్దుటూరులో కొంత కాలం నుంచి కర్ణాటక డీజిల్, బయోడీజిల్, వైట్ కిరోసిన్ విక్రయాలు పెద్ద ఎత్తున జరుగున్నాయి. కొందరు వాహన యజమానులు కర్ణాటక రాష్ట్రం నుంచి డీజిల్‌ను తెప్పించుకొని నిల్వ చేసుకుంటున్నారు. దీనిపై గతంలో ఒక సారి ఎస్పీ అన్బురాజన్ సీఐకి చార్జి మెమో ఇచ్చారు. అయినా డీజిల్ విక్రయాలు ఆగలేదు. ఇటీవల టూ టౌన్, వన్‌టౌన్ సీఐలు ఇబ్రహీం, రాజారెడ్డితోపాటు రెవెన్యూ, పౌరసరఫరాల సంస్థ, కొలతలు తూనికల అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున కర్ణాటక డీజిల్, వైట్ కిరోసిన్‌ను సీజ్ చేశారు. కర్ణాటక డీజిల్‌ను నిల్వ చేసిన నలుగురిపై కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలోనే సీఐని వీఆర్‌కు బదిలీ చేసినట్లు పోలీసు శాఖలో చర్చ జరుగుతోంది. రూరల్ సీఐ ఇంకా రిలీవ్ కాలేదు. మూడు రోజులు సెలవులో వెళ్లినట్లు అధికారులు తెలిపారు.

వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

భర్తే హత్య చేశాడని మృతురాలి బంధువులు ఆందోళన

బద్వేలు అర్బన్ : భర్త పెట్టే వేధింపులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం బద్వేలు పట్టణంలో చోటు చేసుకుంది. అయితే భర్తే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నాడని మృతురాలి బంధువులు నాలుగు రోడ్ల కూడలిలో ఆందోళన నిర్వహించారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బద్వేలు మండలం చెన్నంపల్లె గ్రామానికి చెందిన గంగిబ్రహ్మారెడ్డి, వెంకటసుబ్బమ్మల కుమార్తె అయిన పెద్దిరెడ్డి భార్గవి (28) బి.కోడూరు మండలంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తోంది. ఈమెకు పదేళ్ల క్రితం బి.కోడూరు మండలం తంగేడుపల్లెకు చెందిన వెంకటసుబ్బారెడ్డితో వివాహం జరిపించారు. వీరికి ఏడేళ్ల కుమారుడు ఉన్నాడు. వారు రెండేళ్లుగా బద్వేలు పట్టణంలోని కొండారెడ్డి వీధిలో నివసిస్తున్నారు. కుమారుడు బుద్ధిమాంద్యంతో పుట్టడంతో వెంకటసుబ్బారెడ్డి ఏడేళ్లుగా భార్యను వేధిస్తుండే వాడు. ఈ క్రమంలో అనేక సార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగాయి. అయినా వెంకటసుబ్బారెడ్డిలో మార్పు రాకపోవడంతో భార్గవి సర్దుకుని పోతుండేది. అయితే మూడు రోజుల క్రితం భార్గవి తన మేనల్లుడి పుట్టిన రోజు వేడుకలకు చెముడూరుకు వెళ్లింది. తర్వాత మరుసటి రోజు సాయంత్రం భార్గవిని తన తండ్రి తీసుకువచ్చి బద్వేలులోని ఆమె ఇంటి వద్ద వదిలి వెళ్లాడు. అయితే మంగళవారం ఉదయం వెంకటసుబ్బారెడ్డి తనకు ఫోన్ చేసి.. ' మీ కుమార్తె చనిపోయిందని చెప్పడంతో.. తాను బద్వేలుకు వెళ్లి చూడగా మంచంపై విగతజీవిగా పడి ఉంది' అని మృతురాలి తండ్రి గంగిబ్రహ్మారెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నాడు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అర్బన్ సీఐ జి.వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



మృతిచెందిన భార్గవి

బంధువుల ఆందోళన

తన కుమార్తె ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని, భర్తే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నాడని ఆరోపిస్తూ మృతురాలి బంధువులు స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఆందోళన చేపట్టారు. సుమారు అరగంట పాటు ఆందోళన చేపట్టడంతో వాహనాలు నిలిచి పోయాయి. విషయం తెలుసుకున్న అర్బన్ ఎస్‌ఐలు వెంకటరమణ, శ్రీకాంత్‌లు మృతురాలి బంధువులతో మాట్లాడి శాంతింపజేయడంతో ఆందోళన విరమించారు. నిష్పక్షపాతంగా విచారించి తమ కుమార్తెను చంపిన అల్లుడిపై, ఇందుకు సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

పోస్టుమార్టం నివేదిక ఆధారంగా చర్యలు

మృతురాలి తండ్రి బ్రహ్మారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 498(ఏ), 306, 201 ఐపీసీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటాం.

– జి.వెంకటేశ్వర్లు, అర్బన్ సీఐ


ఎలాంటి విపత్తులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం

కడప సిటీ : ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ఎన్డీఆర్‌ఎఫ్ భద్రతా సిబ్బంది సంసిద్ధంగా ఉందని డీఆర్వో గంగాధర్‌గౌడ్ తెలిపారు. వారు కల్పించే అవగాహన కార్యక్రమాల నిర్వహణకు పోలీసు, ఫైర్, రెవెన్యూ, అన్నిశాఖల అధికారులు సహకరించాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీసీ హాలులో ఎన్డీఆర్‌ఎఫ్ కమాండెంట్ శివకుమార్, ఆర్డీఓ ధర్మచంద్రారెడ్డి, జిల్లా విపత్తుల నిర్వహణ శాఖ జిల్లా చీఫ్ ఫైర్ ఆఫీసర్ జీవీఎస్ రాంప్రకాశ్‌లతో కలిసి డీఆర్వో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, మాక్ ఎక్స్‌పర్‌మెంట్ ద్వారా ప్రజలకు, ఆయా ఉత్పాదక సంస్థలు, ఫ్యాక్టరీల్లోని సిబ్బందికి అవగాహన కల్పించేందుకు చేపట్టాల్సిన చర్యలపై డీఆర్వో వారికి పలు సూచనలు చేశారు. ఎన్డీఆర్‌ఎఫ్ టీం ప్రతినిధులు రామకృష్ణ, ఏఆర్ పోలీసు, విద్యుత్‌శాఖ, డీఎంహెచ్‌ఓ నాగరాజు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చాలి

కడప కోటిరెడ్డి సర్కిల్ : ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. మంగళవారం డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో హెచ్‌ఐవీ నియంత్రణ, నివారణ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐసీటీసీ (ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ టెస్టింగ్ సెంటర్) ఏఆర్‌టీ (యాంటీ రిట్రో వైరల్ థెరఫీ)తో సమావేశాన్ని నిర్వహించామన్నారు. సామాజిక భాగస్వామ్యం, ప్రభుత్వ అంచనాల లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాలు పూర్తి చేసి రాష్ట్రంలో మన జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలన్నారు. అందులో భాగంగా హెచ్‌ఐవీ బాధిత చిన్నారులకు పోషక ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. ప్రతి గర్భిణి హెచ్‌ఐవీ పరీక్ష నిర్వహించుకుని, హెచ్‌ఐవీ ఉన్నట్లయితే తగిన జాగ్రత్తలు తీసుకుని బిడ్డకు రాకుండా చూసుకోవాలన్నారు. అందుకు గల సదుపాయాలను అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే హెచ్‌ఐవీతో జీవిస్తున్న ప్రతి ఒక్కరూ సకాలంలో మందులు వాడుతూ క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించుకుంటూ యోగా, ధ్యానం, సామాజిక దృక్పథం, మంచి అలవాట్లను కలిగి జీవించాలన్నారు. అన్ని జిల్లాల కంటే వైఎస్సార్ జిల్లా హెచ్‌ఐవీ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టడం వల్ల అన్ని ఇండికేటర్స్‌లో మంచి శాతం సాధించామన్నారు. ఇదే విధంగా అందరూ కలిసి పని చేసి స్వచ్ఛంద సంస్థలు, సామాజిక దృక్పథం కలిగిన సేవా సంస్థలు విరివిగా హెచ్‌ఐవీ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌ఓ ఎస్‌కే ఖాదర్‌బాషా, వైద్యులు ఉమామహేశ్వర్, జిల్లా ప్రోగాం అధికారి భాస్కర్, ఎయిడ్స్ నియంత్రణ మండలి సభ్యులు, అన్ని ఆస్పత్రుల కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.







ఆర్.ఓ.సి.నెం. 523/ఎ1/2021, తేది:21.03.2023

జమ్మలమడుగు నగర పంచాయితి

బహిరంగ వేలము ప్రకటన

తేది.01.04.2023 నుండి 31.03.2024 వరకు దినకూరగాయల మార్కెట్, బండ్లమెట్ట (రోడ్డు మార్జిన్లు), బస్టాండు (మోటారు స్టాండు), మాంసపు మార్కెట్ (కబేళ) గుత్తకు ఇచ్చుటకు కడప జిల్లా అసాధారణ గజెట్ నెం.33/2023, తేది. 20.03.2023 మేరకు

1. చెల్లించవలసిన డిపాజిట్లు మరియు దాఖలు చేయవలసిన సాల్వెన్సీ సర్టిఫికెట్ వివరములు

వ. నెం.	గుత్త ఇవ్వబడు మార్కెట్ వివరములు	వేలమునకు ముందు కట్టవలసిన వేలము డిపాజిట్ల మొత్తము	వేలమునకు ముందు హాజరు పరచవలసిన సాల్వెన్సీ సర్టిఫికేటు విలువ
1	దినకూరగాయల మార్కెట్ (స్లీపింగ్ దార్జీలతో సహా)	8,00,000.00	4,00,000.00
2	బండ్లమెట్ట (రోడ్డు మార్జిన్లు)	200000.00	100000.00
3	బస్టాండ్ (మోటారు స్టాండు)	1,50,000.00	2,00,000.00
4	మాంసపు మార్కెట్ (కబేళ)	1,00,000.00	1,00,000.00

1. సాల్వెన్సీ ధృవపత్రము, ఆస్తి తాలుకా ధృవపత్రము మరియు ఇ.సి. నకలు (14 సంగల కాలమునకు) అటెస్టేషన్తో సమర్పించుటకు చివరితేది: 27.03.2023 సాయంత్రము 5.00 గంటలవరకు
2. వేలము పాటలో పాల్గొనదలచిన వారు డిమాండు డ్రాఫ్టు (డి.డి.) రూపములో మాత్రమే డబ్బులు చెల్లించవలయును. నగదు రూపంలో చెల్లింపులు జరుపబడవు.
3. జమ్మలమడుగు నగర పంచాయితీ ఆవరణములో తేది: 28.03.2023 ఉదయం 11 గంటలకు బహిరంగవేలము నిర్వహించబడును. బహిరంగవేలము షరతుల మేరకు వేలము పాట నిర్వహించబడును. ఇతర నిబంధనలు మరియు అదనపు సమాచారము కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో రెవెన్యూ విభాగము నందు విచారించి తెలుసుకొనవచ్చును.
4. వేలంపాటలో పాల్గొను వారు పురపాలక సంఘంనకు ఎటువంటి బకాయిలు వుండరాదు. అట్టి వారు పాటలో పాల్గొనుటకు అనర్హులుగా నిర్ణయించబడును.
5. సర్వీసు ట్యాక్సు రూల్సు 1994 మేరకు గుత్తదారులు పాట ఖాయపరచిన మొత్తముపై అదనముగా 18శాతము సర్వీసు ట్యాక్సు చెల్లించవలెను.
6. సదరు వేలం పాటలో తృప్తికరమైన పాటదారి యెడల ప్రభుత్వ అనుమతికి లోబడి రద్దుచేయుటకుగానీ, నిరాకరించుటకు గానీ కౌన్సిల్ వారికి అధికారం కలదు.
7. వేలంపాటలో పాల్గొనదలచిన వారు తప్పనిసరిగా మున్సిపల్ కమీషనర్ లేదా మండల రెవెన్యూ అధికారిచే జారీ చేయబడిన సాల్వెన్సీ సర్టిఫికేట్ మాత్రమే అనుమతించబడును.
8. సదరు సాల్వెన్సీ సర్టిఫికెట్ జమ్మలమడుగు నగర పంచాయితి పరిధిలో కానీ, జమ్మలమడుగు మండల పరిధిలో కాలిగల ఆస్తులకు సంబంధించినవి మాత్రమే పరిగణలోనికి తీసుకొనబడును.

మునిసిపల్ కమీషనరు, జమ్మలమడుగు నగర పంచాయితి.

ఘనంగా ఉగాది సంబరాలు

బి.కోడూరు : మండలంలోని మేకవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డిశ్యామలాదేవి, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు రమణమూర్తి, తోటి ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలలో ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలను మామిడితోరణాలతో అలంకరించడంతో పాటు విద్యార్థులకు ఉగాది పచ్చళ్ళు, పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి హిందూ సంప్రదాయాన్ని చాటారు.

25న తలవెంట్రుకల వేలంపాట

రాజుపాళెం : మండలంలోని వెల్లాల పుణ్యక్షేత్రంలోని శ్రీచెన్నకేశవ, సంజీవరాయ. భీమలింగేశ్వర స్వాముల ఆలయాలకు సంబంధించి తల వెంట్రుకల వేలంపాట ఈనెల 25వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కానాల విజయలక్ష్మి, ఈఓ నరసయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనే వారంతా రూ.లక్ష రూపాయలు నగదు రూపంలో డిపాజిట్ చెల్లించాలని, వేలంపాట దక్కించుకున్న వారు ఏడాది పాటు తల వెంట్రుకలను పోగు చేసుకోవచ్చునన్నారు.

నేడు రామలింగ చౌడేశ్వరి జ్యోతి మహోత్సవం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక హనుమాన్ నగర్‌లోని రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయంలో బుధవారం ఉగాది పండుగ సందర్భంగా జ్యోతి మహోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారికి విశేష పూజలు, అలంకరణతో పాటు, ఊరేగింపు, రాత్రి 11 గంటలకు జ్యోతి మహోత్సవం, చక్కభజన, మహిళలతో కోలాటం కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని కోరారు.